తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
12 ఆగస్టు 2026
సంపుటి 03
సంచిక 303
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com



## శ్రీవారి దర్శనానికి 18 గంటలు!

2

## ప్రేమజంట విషాదం..

- కాలువలో యువతి మృతి
- యువకుడిని కాపాడిన స్థానికులు
- వేంద్ర సమీపంలో దుర్ఘటన..
- యువతి మృతదేహం వెలికితీత..

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు





పశ్చిమగోదావరి, ఆగస్టు 11 (తరంగాలు ప్రతినిధి): పశ్చిమగోదావరి జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. వేంద్ర గ్రామ సమీపంలోని అడవికోడు లాకుల వద్ద కాలువలోకి వెళ్లిన

మిగతా 2వ పేజిలో..

## నిషేధిత భూములపై ఆందోళన అవసరం లేదు

- అర్హులందరికీ న్యాయం చేస్తాం: పొంగులేటి
- ఈనెల 14లోగా పత్రాలన్నీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్
- ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ లేదని స్పష్టం



హైదరాబాద్, ఆగస్టు 11 నిషేధిత ఆస్తుల పీఓబీ, 22ఏ జాబితాల్లో ఉన్న భూములకు సంబంధించి ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని, గతంలో

మిగతా 2వ పేజిలో..

## ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి "మారు బోనం"



అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి కొండా సురేఖ

సికింద్రాబాద్, ఆగస్టు 11, ( తరంగాలు ప్రతినిధి ): ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి మారు బోనం సమర్పించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య ఆలయ అధికారులు, అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు.

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుల ఆధ్వర్యంలో జరిగిన మారు బోనం సమర్పణ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు. అనంతరం బోనమెత్తిన మహిళలకు మంత్రి చీర, సారె అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి మారు బోనం

మిగతా 2వ పేజిలో..

# పాతబస్తీ మెట్రో పనులు వేగవంతం చేయాలి

- ఎంజీబీఎస్--చాంద్రాయణగుట్ట కారిడార్‌పై సీఎం సమీక్ష
- భూసేకరణ, టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఆదేశం
- మెట్రోలో అదనపు కోచ్‌ల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్, ఆగస్టు 11 : హైదరాబాద్ మెట్రో విస్తరణ రెండో దశలో భాగంగా పాతబస్తీ మెట్రో రైలు ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌పై ఉన్నతాధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మేర ప్రతిపాదించిన మెట్రో కారిడార్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశాలను ప్రత్యేకంగా పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ప్రాజెక్టు అమలులో ఎలాంటి జాప్యం లేకుండా అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని సూచించారు. హైదరాబాద్ మెట్రోలో రోజురోజుకూ పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు కోచ్‌లను జత చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇందుకోసం అవసరమైన కోచ్‌ల కొనుగోలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. మెట్రో ఫేజ్-2లో భాగంగా చేపట్టనున్న పాతబస్తీ కారిడార్ నిర్మాణానికి సంబంధించి తాజా సాంకేతిక పరిజ్ఞానం, నిర్మాణ విధానాలపై ఢిల్లీ మెట్రో అధికారులతో సంప్రదింపులు జరపాలని సూచించారు. అవసరమైన సాంకేతిక సలహాలు తీసుకుని ప్రాజెక్టును సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన

మిగతా 2వ పేజిలో..




## టెసరాక్ట్ కథేంటో తేల్చాలి

- రూ.200 కోట్ల విలువైన భూమిని షెల్ కంపెనీకి తక్కువ ధరకే కేటాయించారు
- ముఖ్యమంత్రి సోదరుడికి కంపెనీతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణ
- భూ కేటాయింపుల వ్యవహారంపై ప్రభుత్వం సమగ్ర వివరణ ఇవ్వాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 11: టెసరాక్ట్ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం భూమి కేటాయించిన వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి చైర్మన్‌గా ఉన్నట్లు పేర్కొంటున్న సంస్థకు సుమారు రూ.200 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కేటాయించడంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు.

టెసరాక్ట్ సంస్థకు ఐదెకరాల భూమిని తక్కువ ధరకు కేటాయించారని కేటీఆర్ ఆరోపించారు. సంస్థకు

మిగతా 2వ పేజిలో..



## స్వాతంత్ర దినోత్సవ వేడుకల వేళ కట్టుదిట్టమైన భద్రత

- దేశవ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించిన భద్రతా సంస్థలు
- శ్రీనగర్‌లో ముమ్మర తనిఖీలు, ప్రత్యేక నిఘా
- కీలక ప్రాంతాల్లో మోహరించిన అదనపు బలగాలు
- ఉగ్ర ముప్పు నేపథ్యంలో అప్రమత్తమైన కేంద్ర యంత్రాంగం

శ్రీనగర్, ఆగస్టు 11: దేశ 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సమీపిస్తున్న వేళ భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. ఉగ్రవాద ముప్పు హెచ్చరికల నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌తో పాటు దేశంలోని కీలక నగరాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా శ్రీనగర్ నగరంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ప్రతి కదలికపై నిఘా ఉంచుతున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కేంద్ర, రాష్ట్ర భద్రతా యంత్రాంగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగే ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలను భద్రతా దళాలు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నాయి. జమ్మూకశ్మీర్ పోలీసుల ప్రత్యేక ఆపరేషన్స్ గ్రూప్, సీఆర్‌పీఎఫ్, సైన్యం సంయుక్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నాయి. నగరంలోని ప్రధాన కూడళ్లు, ప్రవేశ ద్వారాలు, సున్నిత ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.

శ్రీనగర్‌లోని పలు ప్రాంతాల్లో భద్రతా సిబ్బంది కాలినడక గస్తీలు నిర్వహిస్తూ ప్రజల్లో భరోసా కల్పిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచారు. ఆధునిక పరికరాలు, సీసీ కెమెరాలు, డ్రోన్ల సహాయంతో పరిస్థితులను ఎప్పటికప్పుడు

మిగతా 2వ పేజిలో..

## హర్ ఘర్ తిరంగా విజయవంతం చేయండి

- ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు
- పతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరవేయాలి
- వందేమాతరం 150 ఏళ్లకు అంకితం



న్యూఢిల్లీ, ఆగస్టు 11 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని, 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రతి భారతీయుడు చురుకుగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు. "హర్ ఘర్ తిరంగా.. ఘర్ ఘర్ తిరంగా.. హర్ మన్ తిరంగా" అనే సందేశంతో దేశ ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ప్రత్యేక రీల్‌ను పంచుకున్న ప్రధాని మోదీ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని గర్వంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధి లక్ష్యమైన 'వికసిత్ భారత్' సాధనకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని, ఈ సందర్భంగా దేశాభివృద్ధికి కట్టుబడి

మిగతా 2వ పేజిలో..

జాతీయ దిన పత్రిక

తరంగాలు

THARANGALU DAILY NEWS

బుధవారం, 12 ఆగస్టు , 2026




# టెసరాక్ట్ కథేంటో తేల్చాలి



కొండల్ రెడ్డి చైర్మన్‌గా ఉన్నట్లు లింక్డ్‌ఇన్ ప్రొఫైల్, అమెరికా కాన్సులేట్ ప్రకటనల్లో ప్రస్తావన ఉందని ఆయన పేర్కొన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగ పరికరాల తయారీ పేరుతో సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోందని చెబుతున్నప్పటికీ, సంస్థ పనితీరుపై పలు అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు.కంపెనీలో ఉద్యోగుల వివరాలు, మూలధనం, సంస్థ చిరునామా, ఫోన్ నంబర్ తదితర అంశాలపై కూడా సందేహాలు ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఇలాంటి సంస్థకు విలువైన ప్రభుత్వ భూమిని కేటాయించడానికి గల కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులకు సంబంధించిన ఇతర వ్యాపార లావాదేవీలు, ఒప్పందాలపైనా బీఆర్ఎస్ ప్రశ్నలు లేవనెత్తింది. అమెరికా పర్యటనల సందర్భంగా జరిగిన పెట్టుబడి ఒప్పందాలు, కాంట్రాక్టుల కేటాయింపులు, ప్రభుత్వ ప్రాజెక్టుల అమలులో కుటుంబ సభ్యుల పాత్రపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరింది.టెసరాక్ట్ సంస్థకు ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో ఎలాంటి సంబంధం లేదన్న పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలను కూడా కేటీఆర్ తప్పుబట్టారు. భూకేటాయింపు ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించలేదని విమర్శించారు.

అయితే, టెసరాక్ట్ భూకేటాయింపుపై కేటీఆర్ చేసినవి బీఆర్ఎస్ చేసిన రాజకీయ ఆరోపణలు మాత్రమే. ఈ ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం, పరిశ్రమల శాఖ లేదా సంబంధిత సంస్థల నుంచి అధికారికంగా పూర్తి వివరణ వెలువడాల్సి ఉంది. భూకేటాయింపు వ్యవహారంలో వాస్తవాలు స్పష్టమయ్యేందుకు స్వతంత్ర విచారణ అవసరమనే చర్చ రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది.

# నిషేధిత భూములపై ఆందోళన అవసరం లేదు

ఏర్పడిన సాంకేతిక, చట్టపరమైన సమస్యలను పరిష్కరించి బాధితులకు ఊరట కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. కొత్తగా ఎలాంటి భూములను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చలేదని, గత ప్రభుత్వ కాలం నుంచి కొనసాగుతున్న సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి ఇప్పటివరకు ప్రభుత్వం జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రక్రియలు, లేఅవుట్ అనుమతులు తదితర అన్ని పత్రాలను ఈనెల 14వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ ప్రక్రియ ద్వారా నకిలీ పత్రాలకు అడ్డుకట్ట పడటంతో పాటు అసలైన పత్రాలను సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని చెప్పారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఏది నిజమైన పత్రం, ఏది బోగస్ పత్రం అన్న విషయాన్ని అధికారులు సులభంగా నిర్ధారించగలరని తెలిపారు. మరింత పారదర్శకత కోసం పహాణీ వివరాలను కూడా సబ్ రిజిస్ట్రార్లకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

వచ్చిన దరఖాస్తుల్లో నిజమైనవాటిని గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో కలెక్టర్లు మరింత చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. సమస్యలు వచ్చిన తర్వాత పరిష్కరించడం కంటే ముందుగానే వాటిని నివారించడం జిల్లా యంత్రాంగం బాధ్యత అని పేర్కొన్నారు. పీఓబీ, 22ఏ అంశాలకు సంబంధించిన ప్రతి దరఖాస్తును ప్రతిరోజూ సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, జిల్లా సబ్ రిజిస్ట్రార్లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రజావాణి, కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చాలని అధికారులకు సూచించారు.

సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలు ఉండకూడదని, ఆన్‌లైన్‌లో నమోదైన వివరాల మేరకే నిర్ణయాలు తీసుకునేలా వారి అధికారాలను పరిమితం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. పీఓబీ జాబితాలో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్‌లను గుడ్డిగా తిరస్కరించకుండా, అవసరమైతే మూడు రోజుల గడువు తీసుకుని తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. ఏదైనా సందేహం లేదా సమస్య ఉంటే జిల్లా కలెక్టర్ లేదా రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పీఓబీకి సంబంధించిన ప్రతి దరఖాస్తును ఇకపై తహసీల్దార్‌కు కాకుండా నేరుగా కలెక్టర్‌కు పంపించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ భూముల విషయంలో నిర్లక్ష్యం లేదా అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతంలో వ్యవసాయ, వ్యవసాయేతర, పీఓబీ జాబితాలు వేర్వేరుగా ఉండగా ప్రస్తుతం సమీకరణ కారణంగా కొన్ని ఆస్తుల విషయంలో గందరగోళం ఏర్పడుతోందని చెప్పారు. తాజా సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచిన తర్వాత అదే ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లు పాల్గొన్నారు.

# ప్రేమజంట విషాదం...

యువజంటలో యువతి మృతి చెందగా, యువకుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలకోడేరు మండలం కుముదవల్లికి చెందిన సందీప్ కుమార్ (22), భీమవరానికి చెందిన లలితాంబిక (20) కొంతకాలంగా పరిచయంలో ఉన్నారు. లలితాంబిక భీమవరంలోని ఓ ఆక్వా దుకాణంలో పనిచేస్తుండగా, సందీప్ చదువును కొనసాగిస్తున్నాడు. ఇద్దరూ వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుని కుటుంబ సభ్యులకు విషయం తెలియజేయగా, ఇరువైపులా పెద్దలు కూడా అంగీకరించినట్లు సమాచారం.సందీప్ తన కుటుంబ సభ్యులకు లలితాంబికను పరిచయం చేయగా, తన అక్క వివాహం పూర్తైన అనంతరం వీరిద్దరి పెళ్లి జరిపిస్తామని పెద్దలు చెప్పినట్లు తెలిసింది. తల్లిదండ్రులు లేని లలితాంబిక తన పెద్దమ్మ వద్ద పెరిగినట్లు సమాచారం.

అయితే సోమవారం రాత్రి వేంద్ర గ్రామంలోని అడవికోడు లాకుల వద్దకు చేరుకున్న ఇద్దరూ కాలువలోకి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి సందీప్‌ను రక్షించారు. అయితే నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో లలితాంబిక గల్లంతైంది.సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. మంగళవారం కాలువలో లలితాంబిక మృతదేహం లభ్యమైంది. ప్రాణాలతో బయటపడిన సందీప్‌ను భీమవరం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వైద్యుల పర్యవేక్షణలో అతని ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్నారు.ప్రాథమిక విచారణలో లలితాంబిక ఆరోగ్య సమస్యలతో తీవ్ర మనోవేదనకు గురైనట్లు సందీప్ తెలిపినట్లు సమాచారం. అయితే ఘటనకు పూర్తి కారణాలు ఇంకా నిర్ధారణ కాలేదని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

## పాతబస్తీ మెట్రో పనులు వేగవంతం చేయాలి

కార్యదర్శి జయేష్ రంజన్, ప్రభుత్వ సలహాదారులు రామకృష్ణారావు, ఎన్వీఎస్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాతబస్తీ మెట్రో ప్రాజెక్టు పూర్తయితే నగర రవాణా వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల వేళ కట్టుదిట్టమైన భద్రత

పర్యవేక్షిస్తున్నారు. నగరంలోని కీలక భవనాల చుట్టూ అదనపు భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. సరిహద్దు ప్రాంతాల్లో కూడా అప్రమత్తతను మరింత పెంచారు. చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దు భద్రతా బలగాలు ప్రత్యేక చర్యలు చేపట్టాయి. రాత్రి వేళల్లో నిఘాను బలోపేతం చేయడంతో పాటు సాంకేతిక పరికరాల సహాయంతో ప్రతి కదలికను గమనిస్తున్నాయి. ఉగ్రవాదులు ఏ రూపంలోనైనా దాడులకు పాల్పడే అవకాశం ఉందన్న సమాచారంతో భద్రతా వ్యవస్థ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉంది.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దేశ గౌరవాన్ని ప్రతిబింబించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. భద్రతా బలగాల అప్రమత్తత, ప్రజల సహకారంతో దేశవ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరగనున్నాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# హర్ ఘర్ తిరంగా విజయవంతం చేయండి

ఉంటామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిలో త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చూడాలని, ఈ కార్యక్రమాన్ని జాతీయ వేడుకగా మార్చాలని కోరారు.

ఇటీవల సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా కూడా ప్రధాని మోదీ ప్రజలను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. త్రివర్ణ పతాకం కేవలం జెండా మాత్రమే కాదని, అది దేశ గౌరవానికి, ఐక్యతకు, సార్వభౌమాధికారానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేశం కోసం అత్యుత్తమంగా సేవ చేయాలనే స్ఫూర్తిని జాతీయ పతాకం ప్రతి భారతీయుడిలో నింపుతుందని తెలిపారు. దేశభక్తి భావనను మరింత బలపరచడంలో 'హర్ ఘర్ తిరంగా' కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ ఏడాది నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని 'వందేమాతరం' గీతం 150వ వార్షికోత్సవానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో 'వందేమాతరం'కు ఉన్న చారిత్రక ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తూ, ఆ స్ఫూర్తిని నేటి తరాలకు చేరవేయాలని సూచించారు. త్రివర్ణ పతాకంపై గర్వం, మాతృభూమిపై ప్రేమ, దేశభక్తి విలువలను ప్రజల్లో మరింతగా పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు.

'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా ప్రారంభమైన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమానికి దేశవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంటోంది. గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నాయి. జాతీయ పతాకంతో ప్రతి కుటుంబానికి మరింత వ్యక్తిగత అనుబంధం ఏర్పడేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా దేశభక్తి వాతావరణం నెలకొల్పడం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకోవడం, జాతీయ ఐక్యతను మరింత బలోపేతం చేయడం 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొంటున్నారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసి దేశ గౌరవాన్ని చాటాలని ప్రధాని మోదీ మరోసారి దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.

# శ్రీవారి దర్శనానికి 18 గంటలు!

- తిరుమలలో భక్తజనసందోహం..
- కిటకిటలాడుతున్న కొండలు
- 81,064 మంది భక్తులకు దర్శనం। 33,136 మంది తలనీలాల సమర్పణ।
- రూ.5.36 కోట్ల హుండీ ఆదాయం
- స్వాతంత్ర్య దినోత్సవం, వరుస సెలవుల నేపథ్యంలో భారీగా తరలివస్తున్న భక్తులు
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ఫుల్.. వెలుపల బారులు తీరిన భక్తులు

తిరుమల, ఆగస్టు 11, తరంగాలు : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, వరుస సెలవులు సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు చేరుకోవడంతో కొండలు భక్తజనసందోహంతో కిటకిటలాడుతున్నాయి. ఆలయ పరిసరాలు, ప్రధాన మార్గాలు, తిరుమలలోని రహదారులు భక్తులతో నిండిపోయాయి.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోగా, వేలాది మంది భక్తులు వెలుపల ఏర్పాటు చేసిన క్యూలైన్లలో వేచి ఉన్నారు. రద్దీ తీవ్రంగా ఉండటంతో దర్శన సమయం గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం సుమారు 18 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు తెలిపారు.

## భక్తులకు విస్తృత ఏర్పాట్లు

రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శన ప్రక్రియను వేగవంతం చేసేందుకు టీటీడీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఇబ్బందులు కలగకుండా పాలు, తాగునీరు, అన్నప్రసాదం నిరంతరం అందిస్తున్నారు. వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉంచి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులకు ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టారు.

## ఒక్కరోజులో 81,064 మంది దర్శనం

ఆగస్టు 10న ఒక్కరోజే 81,064 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వారిలో 33,136 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.5.36 కోట్ల హుండీ ఆదాయం వచ్చినట్లు టీటీడీ వెల్లడించింది.భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతుండటంతో రానున్న రోజుల్లోనూ తిరుమలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులు ఓర్పుతో ఉండాలని, ఆలయ నిబంధనలు పాటిస్తూ దర్శన ఏర్పాట్లలో టీటీడీ సిబ్బందికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి "మారు బోనం"

కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమ్మవారికి సమర్పించిన బియ్యంతో మారు బోనం చేయడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన ఆచారమని తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు.ఈ ఏడాది బోనాల ఉత్సవాలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారని, ప్రభుత్వ ఏర్పాట్లకు తోడు ప్రజల సహకారంతో బోనాలు వైభవోపేతంగా జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.ఈ

కార్యక్రమంలోదేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, అసిస్టెంట్ కమిషనర్ మనోహర్ రెడ్డి, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# చేయూత కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

**అర్హత ప్రమాణాల్లో ఎలాంటి మార్పుల్లేవు**

**పలు వర్గాలకు కొత్త పింఛన్ల మంజూరు**

**పారదర్శకంగా అర్హుల ఎంపిక ప్రక్రియ**

హైదరాబాద్, ఆగస్టు 11 అర్హులైన పేదలు, బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేయూత సామాజిక భద్రత పింఛన్ పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు చర్యలు చేపట్టింది. తొలి దశలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న అర్హులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. కొత్త పింఛన్ల కోసం అర్హత ప్రమాణాల్లో ఎలాంటి మార్పులు చేయలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత ప్రభుత్వాల హయాంలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న నిబంధనలనే ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగిస్తోంది. 2014 నుంచి 2018 మధ్య జారీ చేసిన సంబంధిత ఉత్తర్వుల ప్రకారమే అర్హతలను పరిశీలించి పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపట్టనున్నారు.ప్రజాపాలన వారోత్సవాలు, 99 రోజుల ప్రగతి ప్రణాళిక గ్రామసభలు, ప్రజావాణి కార్యక్రమాల్లో ఇప్పటికే అందిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకోనున్నారు. గతంలో దరఖాస్తు చేసి అవసరమైన పత్రాలు సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. అయితే ఇప్పటివరకు దరఖాస్తు చేయని వారు లేదా అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించని అర్హులు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అర్హత నిర్ధారణ కోసం సంబంధిత శాఖల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను సేకరించే బాధ్యతను జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. వితంతువులకు భర్త మరణ ధ్రువపత్రం, ఒంటరి మహిళలకు సెపరేషన్ లేదా స్థానిక విచారణ నివేదిక, గీత కార్మికులకు ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ, చేనేత కార్మికులకు చేనేత--జౌళి శాఖ ధ్రువీకరణ, ఫైలేరియా బాధితులకు వైద్య ఆరోగ్య శాఖ ధ్రువీకరణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.దరఖాస్తుల పరిశీలన అనంతరం నిర్దేశిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అర్హతను నిర్ధారించనున్నారు. అనంతరం అర్హుల జాబితాను జిల్లా స్థాయికి పంపించి జిల్లా కలెక్టర్ ఆమోదంతో పింఛన్ల మంజూరు ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ప్రతి అర్హుడికి చేయూత అందించాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల సమాఖ్యలను కూడా ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేశారు. కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను ఆగస్టు 31, 2026 వరకు స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దరఖాస్తుల వివరాలను చేయూత పోర్టల్‌లో నమోదు చేసి వేగంగా పరిశీలించనున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## ఏదులాపురం 28వ వార్డులో సీపీఐ కి షాక్

- మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన అక్కినేపల్లి దేవయ్య చారి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో సీపీఐకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన అక్కినేపల్లి దేవయ్యాచారి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. 28వ వార్డు సీపీఐ కౌన్సిలర్ విజయానికి దేవయ్యాచారి కీలకంగా పనిచేశారు. అలాంటి వ్యక్తి సీపీఐకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడం సీపీఐకి గట్టి ఎదురుదెబ్బగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సందర్భంగా దేవయ్యాచారి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి నాయకత్వంలోనే ప్రాంతంతో పాటు తన 28వ వార్డు మరింత అభివృద్ధి చెందుతుందనే నమ్మకంతో సీపీఐకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు 28వ వార్డులో సక్రమంగా అమలు కావాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని దేవయ్యాచారి పేర్కొన్నారు.

# సాగునీటి కోసం సీపీఎం సమరశంఖం

- 29 నుంచి భువనగిరి--హైదరాబాద్ పాదయాత్ర
- 31న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- బస్వాపురం నిర్వాసితులకు నిధులు చెల్లించాలి: ఎం.డి. జహంగీర్




**భువనగిరి, ఆగస్టు 11 (తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగు, తాగునీటి సమస్యల పరిష్కారంలో గత, ప్రస్తుత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్ ఆరోపించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, కాలువల పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో భారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 29, 30, 31 తేదీల్లో 'చలో హైదరాబాద్' పేరుతో భువనగిరి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 29న భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమయ్యే పాదయాత్ర 31న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌కు చేరుకుంటుందని తెలిపారు. అనంతరం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు రైతులు, వ్యవసాయ కార్మికులు, నిర్వాసితులు, వృత్తిదారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

### 90 శాతం పూర్తయినా.. ఇంకా జాప్యమేంటి?

బస్వాపురం ప్రాజెక్టు దాదాపు 90 శాతం పూర్తయినప్పటికీ మిగిలిన పనులకు నిధులు కేటాయించడంలో జాప్యం ఎందుకు జరుగుతోందో ప్రభుత్వం స్పష్టం చేయాలని జహంగీర్ డిమాండ్ చేశారు. నిర్వాసితులకు సుమారు రూ.420 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని, రూ.80 కోట్లు మంజూరైనట్లు చెబుతున్నప్పటికీ ఏడాది కాలంగా నిధులు ఫైనాన్స్ కమిటీ వద్దే నిలిచిపోయాయని ఆరోపించారు. వెంటనే నిధులు విడుదల చేసి నిర్వాసిత రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

### కాలువల పనులు పూర్తి చేయాలి

గంధమల్ల, పాలమూరు--రంగారెడ్డి, నవాబుపేట రిజర్వాయర్ ప్రాజెక్టులతో పాటు ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి, బునాదిగాని, ఆసిఫ్‌నహర్ కాలువల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులోని ఎదుల రిజర్వాయర్ ద్వారా డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించాలని, రాచకొండ ఎత్తిపోతల పథకం ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ మండలాల గ్రామాలకు సాగునీరు అందించాలని కోరారు.

### 15 ఏళ్లుగా కాల్వలు.. నీళ్లు మాత్రం లేవు

దేవాదుల ప్రాజెక్టు ద్వారా నవాబుపేటకు నీటిని అందించేందుకు సుమారు 15 ఏళ్ల క్రితమే కాల్వలు తవ్వినా, ఇప్పటికీ నీరు అందక అవి నిరుపయోగంగా ఉన్నాయని జహంగీర్ విమర్శించారు. ధర్మారెడ్డిపల్లి కాలువ వెడల్పు పనులు నిలిచిపోయాయని, పిల్లాయిపల్లి, బునాదిగాని కాలువల పనులు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. కాలువల కింద 30 కల్వర్టుల నిర్మాణం కూడా పెండింగ్‌లో ఉందన్నారు.

### 16న రౌండ్ టేబుల్ సమావేశం

సాగు, తాగునీటి సమస్యలపై ఈ నెల 16న భువనగిరిలో వివిధ రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మూసీ ప్రక్షాళన, గోదావరి జలాల అనుసంధానం కోసం ప్రభుత్వం సమగ్ర డీపీఆర్ రూపొందించాలని, బస్వాపురం ప్రాజెక్టు ద్వారా చెరువులను నింపేందుకు పూర్తిస్థాయి ప్రణాళికతో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

## దివంగత తుమ్మల నరసయ్య 3 వ వర్ధంతి వేడుకలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 11 తరంగాలు వలిగొండ**
దివంగత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య 3 వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఆయన స్వగ్రామమైన నరసయ్య గూడెం, అరూర్ గ్రామాలలో ఉన్న తుమ్మల నరసయ్య విగ్రహానికి మచ్చగిరి గుట్ట దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ మాట్లాడుతూ తుమ్మల నరసయ్య సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి పార్టీ కోసం పని చేసి చివరి ప్రాణం పోయే వరకు కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను వదలలేదని వారన్నారు ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరిచిపోలేని మని ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఆయన బ్రతికున్నంత కాలం నిరంతరం ప్రజల మధ్యనే ఉండి పార్టీకి నిస్వార్థంగా సేవలందించాడని ఆయన చేసిన సేవలు ఏనాడు కూడా చెదిరిపోనివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి,మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, వలిగొండ సింగల్ విండో చైర్మన్ గరిసె రవి, వలిగొండ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు, తుమ్మల నరసయ్య సేవా సమితి సభ్యులు, నాయకులు,నరసయ్య కుటుంబ సభ్యులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు యూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ క్యాంపు నిర్వహణ మందుల పంపిణీ

## మండల వైద్యాధికారి - డాక్టర్ జ్యోతి





**నర్సంపేట ప్రతినిధి, ఆగస్టు:11( తరంగాలు)**
జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ఖానాపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బుధరావుపేట మోడల్ స్కూల్ , మరియు హాస్టల్ ను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జ్యోతి సందర్శించి హాస్టల్ మెస్ రూమ్ స్టోర్రూమ్ ,వాష్ రూమ్ మరియు శానిటేషన్ తనిఖీ చేసి తగు సూచనలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈగలు వాలకుండా చూసుకోవాలని తెలిపారు.మోడల్ స్కూల్ విద్యార్థులతో సమావేశమై సీజన్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగాఉండాలని కలుషిత నీరు ఆహారం వల్ల టైఫాయిడ్,వాంతులువిరోచనాలు అయ్యే అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా ఉండాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల ని అవగాహన కల్పించారు.తర్వాత వజీనేపల్లిలోని మహాత్మా జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ స్కూల్ సందర్శించి మెడికల్ క్యాంపు నిర్వహించి సాధారణ జలుబు దగ్గు, ఎలర్జీ వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగింది. హాస్టల్లోమెస్, స్టోర్ రూమ్ మరియు పరిసరాలను తనిఖీ చేసి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత,మహాత్మా జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జమీరుద్దీన్, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, జ్యోతిబాపూలే స్టాఫ్ నర్స్ శిరీష,హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్, జ్యోతి,మోడల్ స్కూల్ ఏ ఎన్ ఎం శారద,ఆశాజ్యోతి పాల్గొన్నారు.

## మైలారం కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్యకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శ



**రాయపర్తి, ఆగస్టు 11,తరంగాలు** : మండలంలోని మైలారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉల్లెంగుల నర్సయ్యను పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పరామర్శించారు. మోకాలి శస్త్రచికిత్స అనంతరం మైలారం గ్రామంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నర్సయ్యను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ంపార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నర్సయ్య త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు పట్టణ 22వ వార్డులో మెగా హెల్త్ క్యాంప్

- ఇల్లందు పట్టణ 22వ వార్డులో మెగా హెల్త్ క్యాంప్
- దోమల నుండి వ్యాప్తి చెందే వ్యాధులపై విస్తృత అవగాహన





**ఇల్లందు ప్రతినిధి ఆగస్టు 11,( తరంగాలు):** వర్షాకాలంలో దోమల వల్ల వచ్చే వ్యాధులను నివారించేందుకు ఇల్లందు పట్టణం 22వ వార్డులో మంగ ళవారం మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. స్థానిక నాయ కులు, వైద్య సిబ్బంది ఆధ్వ ర్యంలో జరిగిన ఈ క్యాంపులో వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. క్యాంపుకు ముఖ్య అతిథిగా హాజరైన కొర్లపాటి శివ కిరణ్ మాట్లాడు తూ, వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫా యిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ గ్లాసులు, ఖాళీ బాటిళ్లలో కొద్ది పాటి నీళ్లు నిల్వ ఉన్న దోమ లు వృద్ధి చెందుతాయని వాటిని వెంటనే తొలగించాలని సూచించారు. అలాగే ఇంటి చుట్టూ ఉన్న గుంతల్లో నీరు నిల్వ ఉండ కుండా చూడాలని, అవసర మైతే కిరోసిన్ వాడా లని పిలుపునిచ్చారు. క్యాం పులో జ్వరం, దగ్గు, జలుబు, ఒళ్లు నొప్పులకు పరీక్షలు నిర్వ హించి, షుగర్, బీపీ స్క్రీనింగ్ చేసి జ్వరం,యాంటీబయాటిక్స్ విటమిన్, బలం మందులను పంపిణీ చేశారు. వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, ఆహారపు అలవాట్లపై వైద్యులు ప్రజలకు అవగాహన కల్పిం చారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ క్యాం పులో ఏఎన్ఎం లు కే. లక్ష్మి, కే. కనకరత్న, హెల్త్ అసిస్టెంట్ బి. లాల్ సింగ్, ఆశ వర్కర్లు ఎస్. విజయ కుమారి, ఎ. సువాలి, స్థానిక యువకులు పాల్గొని సేవలందించారు.

THARANGALU DAILY NEWS
బుధవారం, 12 ఆగస్టు , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**•ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు చెక్కు అందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్**



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 11,తరంగాలు** : అనారోగ్య బాధితులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన మాజోజు పవన్ కళ్యాణ్, చెన్నారం గ్రామానికి చెందిన మాందార్ రవికుమార్ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోశాల వెంకన్న గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పోశాల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే, వారికి త్వరితగతిన, పారదర్శకంగా సహాయం అందేలా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృషి చేస్తున్నారని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసీ చెక్కులను అందిస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, అవసరమైన ప్రతి సందర్భంలో ప్రజలకు అండగా ఉంటామని పోశాల వెంకన్న గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృక్షాలను కాపాడుదాం ప్రాణాలను రక్షిద్దాం




**జఫర్‌గఢ్ ప్రతినిధి, ఆగస్టు 11,(తరంగాలు )**: వృక్ష సంరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు పాఠశాలలో వృక్షాలను కాపాడుదాం ప్రాణాలను రక్షిద్దాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్పెషల్ ఆఫీసర్ ఉపాధ్యాయులు కలిసి పాఠశాల ఆవరణలోని చెట్టుకు పూజ చేసి, చెట్ల ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెట్లు మనకు ప్రాణవాయువు, ఆహారం, నీడతో పాటు పర్యావరణ సమతుల్యతను అందిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. విద్యార్థులు “సేవ్ ట్రీస్ -- సేవ్ లైఫ్ ” అంటూ నినాదాలు చేస్తూ చెట్ల సంరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బి .నవీన,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు ప్రతీకగా ‘హర్ ఘర్ తిరంగా’

**•స్వగృహంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన డాక్టర్ వన్నాల వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు**




**వరంగల్ ప్రతినిధి , ఆగస్టు 11, తరంగాలు :**
“నేషన్ ఫస్ట్.. పర్సన్ లాస్ట్” అనే నినాదంతో దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని, దేశభక్తిని పెంపొందించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ‘హర్ ఘర్ తిరంగా’ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ మరియు మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వగృహంపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ.. భారతదేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వానికి త్రివర్ణ పతాకం ప్రతీక అని అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని పిలుపునిచ్చారు. ‘హర్ ఘర్ తిరంగా’ కార్యక్రమం ద్వారా ప్రపంచానికి భారతదేశ ఐక్యతను, దేశ ప్రజలలోని జాతీయ స్ఫూర్తిని చాటాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

# సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులందరికీ అందిస్తాం





**•వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 11,తరంగాలు** : అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని,సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులందరికీ అందిస్తామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం ఐనవోలు మండలానికి చెందిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులైన 47 మంది ఆడపడుచులకు రూ.47,05,452 విలువైన చెక్కులను సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. పేదింటి ఆడపడుచుల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరంలాంటివని అన్నారు. ఆడపిల్లల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజల ఇంటి వద్దకే చేర్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చిరెడ్డి, జేబీఎం జిల్లా చైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్‌రెడ్డి, జిల్లా సెక్రటరీ సాంబయ్య, మహేష్‌గౌడ్, ఎలిశా, సీనియర్ నాయకులు మధు, రాకేష్‌రెడ్డి, రాజు, లక్ష్మణ్‌రావు, సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఎండకడతాం

**• సి హెచ్ .రాజారెడ్డి**

**•సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే**



**జఫర్గడ్ ప్రతినిధి,ఆగస్టు 11,(తరంగాలు):**
ఆగస్టు 6, నుండి14 వరకు జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితిలో పిలుపులో భాగశీ గా జిల్లాలో వ్యాప్తంగా జరుగుతాయని తెలిపారు. పాదయాత్ర ప్రచార యాత్ర జాఫర్గడ్ మండల కేంద్రంలో సభ నిర్వహించడం ఈ సభకు మండల కార్యదర్శి జువారి.రమేష్ అధ్యక్షత న జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజారెడ్డి సమయుక్తంగా మాట్లాడారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలందిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎన్నికల ముందు హామీలను నెరవేర్చాలని నిరసిస్తూ కేంద్రంలోని బిజెపి ఎన్డీఏ సర్కార్ 2014 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని మేము బిజెపి భారత జనతా పార్టీ ఎన్డీఏ సర్కార్ అధికారానికి వస్తే చదువుకున్న విద్యార్థులకు ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తానని చెప్పాడు, కానీ ఉద్యోగాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందారు. మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేశానని చెప్పి అమలు చేయలేదు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కొత్త పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. మరిచారు, ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ద్వారా భారత దేశంలో అనేక 44 కార్మిక చట్టాలను సాధిస్తే నేడు అధికారంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం కార్మికుల కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల పొట్ట కొట్టిందన్నారు. గతంలో కార్మికులు 8 గంటలు పనిచేస్తే నేడు 12 గంటలకు పెంచి కార్పొరేటు శక్తులకు కంపెనీలకు పోషించే విధంగా కార్మికత చాలు తీసుకొచ్చారు. ముఖేష్ అంబానీ, ఆదానీ కార్పొరేటు వడ పెట్టుబడుదారులకు కొమ్ముగాస్తు కార్మికుల కొట్టకూడదని అన్నారు, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులకు 3 చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయరంగానే ప్రవేశికరణ చేయడం చూస్తే ఆనాడు రైతులు సంవత్సరందర పాటు చలిని సైతం లెక్కచేయకుండా ఉద్యమం నిర్వహిస్తే ప్రాణాలు కోల్పోతే ప్రభుత్వం దిగివచ్చి బహిరంగంగా క్షమాపణ చెప్పిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏకైక ప్రధానిగా మిగిలిపోయారు. దళిత గిరిజన వర్గాలకు పెద్దపీట వేయకుండా ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ కులాల పైన వివక్షత చూపడం బిసి ప్రధాని చెప్పుకునే నరేంద్ర మోడీ కి సిగ్గుచేటు అన్నారు. పాదయాత్రలో ప్రచార యాత్రల ద్వారా ప్రజలను చైతన్య పరచి ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు అది సాయన్న,,ఆకుల శ్రీనివాస్,పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పాతురి. సుగుణమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు సొప్పరి.సోమయ్య, పార్టీ నాయకులు ఎండీ యాకూబ్ పాషా, వడ్లకొండ సుధాకర్, మంద బుచ్చయ్య, అన్నెపు అజయ్, మహిళ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ నూర్ న్నిస సఖిబాయి,వేల్పుల రాములు, బుల్లె సాయులు,తదితరులు పాల్గొన్నారు

## గుడికి భూమి మాకు సంబంధించినది కొంతమంది కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు

**భూమి ఇవ్వకపోతే ఊరు నుండి వెళ్ళిపోమని అంటున్నారు**

**అయిటిపాముల గ్రామస్తుడు బొజ్జ అజయ్ కుమార్**




**నల్లగొండ-ఆగస్టు11, తరంగాలు:**
నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం ఐయిటిపాముల గ్రామంలోని ఎస్సీ కాలనీ సమీపంలో ఉన్న భూమి తనది అని గ్రామానికి చెందిన బొజ్జ అజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ కాలనీకి సమీపంలో 30 గుంటల భూమి ఉన్నదని అన్నారు. ఆ భూమి 821 సర్వే నెంబర్లు ఉందని అన్నారు. తన నాన్న బొజ్జ నరసింహా తన బాబాయిలు బొజ్జ చంద్రయ్య , బొజ్జ ఎల్లయ్య పేరు మీదుగా ఉందని అన్నారు. 30 గుంటల భూమిలో మనిషికి 10 గంటల వరకు భూమి వాటాలుగా వచ్చే అవకాశం ఉందన్నారు. తమ గ్రామంలోని కొందరు తమకు పడని వాళ్ళు భూమిని గుడి పేరు మీదగా కబ్జా చేయాలని చూస్తున్నారని అన్నారు. గుడి కట్టడానికి భూమి ఇవ్వకపోతే గ్రామం నుండి వెళ్లిపోవాలని తమను ఆదేశిస్తున్నారని అన్నారు. ప్రస్తుత సమాజం ఎటువైపు వెళుతుందో అర్థం కావడం లేదని అన్నారు. కావాలనే తమని రెచ్చగొడుతున్నారని అన్నారు. తమది ఒరిజినల్ పట్టా భూమి అని అన్నారు. తాను గుడి కట్టవద్దు అని అనడం లేదని వేరేచోట కట్టండి అని అంటున్నారని అన్నారు. తమ భూమిని కబ్జా చేసే వారి నుండి తమకు ప్రాణహాని ఉందని అన్నారు. తమపై దాడి చేసే అవకాశం కూడా ఉందని అన్నారు. ఇదే విషయమై కట్టంగూర్ పోలీస్ స్టేషన్లో ఇదివరకే ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. రాజ్యాంగంలో ఏ పని చేసినా పక్కవారికి ఇబ్బంది కలగకుండా చేయాలి అని ఉంది అని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

# గాయపడిన వాటర్‌మెన్‌కు మున్సిపల్ చైర్మన్ పరామర్శ

□ మున్సిపాలిటీ సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం: పాలకుర్తి సారంగపాణి



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 11,తరంగాలు** :మున్సిపాలిటీ సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని చైర్మన్ పాలకుర్తి సారంగపాణి తెలిపారు. వర్ధన్నపేట మున్సిపాలిటీలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో వాటర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న బంగారు రాజు ఇటీవల జరిగిన కారు ప్రమాదంలో కాలికి గాయపడిన విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా బంగారు రాజు ఆరోగ్య పరిస్థితిని చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రస్తుతం అందుతున్న వైద్య చికిత్స, ఆరోగ్య పరిస్థితిపై వివరాలు సేకరించారు. బంగారు రాజు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. సిబ్బంది సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ బెజ్జం పాపారావు, 2వ వార్డు కౌన్సిలర్ బానోతు జ్యోతి, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కమ్మం కృష్ణ, ఇతర అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు



సంగెం ఆగస్టు 11 తరంగాలు

బి ఆర్‌ఎస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఇటీవల తీవ్ర గుండె నొప్పితో అకాల మరణం చెందడంతో వారి భార్య పెద్ది స్వప్న, కుటుంబ సభ్యులను పరామర్శించి, పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. వారు బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దేశినేని యాదగిరి రావు కాపుల కనపర్తి మాజీ ఎంపీటీసీ, మాజీ సీఎం కేసీఆర్ పి ఆర్ ఓ ఘటిక విజయ్ కుమార్, జడ్పీ మాజీ కో ఆప్షన్ నెంబర్ నబి అడ్వకేట్, ఆశాలపల్లి మాజీ సర్పంచ్ గాదే మురళి, నీటి సంఘం మాజీ అధ్యక్షులు మల్లికార్జున్, కాపుల కనపర్తి టిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రవికుమార్, తదితరులు హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పెన్షన్‌ల కోసం దరఖాస్తు చేసుకోండి

□ మున్సిపల్ చైర్మన్ తూనం.శ్రావణ్ కుమార్.

□ కమిషనర్ వి.శ్యాం సుందర్.





**తొర్రూరు ఆగస్టు 11 తరంగాలు..**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం సి.యం రేవంత్ రెడ్డి సారథ్యం లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,సహకారం తో తొర్రూరు మున్సిపల్ పరిధి లోని అర్హులైన ప్రజల కోసం అందిస్తున్న చేయూత పెన్షన్,పథకం ,వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, కల్లు గీత కార్మికులు తదితర అర్హులు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ అవసరమైన పత్రాలతో మున్సిపల్ కార్యాలయం లో,దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,చైర్మన్,తూనం.శ్రావణ్,కుమార్,కమిషనర్ వి.శ్యాం సుందర్ పట్టణ ప్రజలు దర్జాస్తు చేసు కోవాలని పత్రికా ప్రకటన లో తెలియ జేశారూ.

# మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర ప్రగతి





వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ ప్రతినిధి,ఆగస్టు 11, తరంగాలు** : మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం గుండ్లసింగారం షిరిడీ సాయి ఫంక్షన్ హాల్‌లోని 2వ డివిజన్, అరెపల్లిలోని వి.కె. గార్డెన్స్‌లో 3వ డివిజన్‌కు చెందిన మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ 'మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి' అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదిగి కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందని పేర్కొన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ నాణ్యతతో కూడిన ఇందిరా మహిళా శక్తి చీరలను అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మహిళా శక్తి బలోపేతమైతే కుటుంబం, సమాజం, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో డివిజన్ అధ్యక్షులు పుట్ట తిరుపతి, అరుణకర్, మాజీ కార్పొరేటర్లు బానోత్ కల్పన సింగులాల్, జన్ను అనిల్ శిభారాణి, మాజీ మండల అధ్యక్షులు అజయ్, మాజీ డివిజన్ అధ్యక్షులు రవి, పొన్నాల రఘు, వంగపహాడ్ పీఏసీఎస్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్, గ్రంథాలయ మాజీ డైరెక్టర్ సముద్రాల మధు, సొసైటీ చైర్మన్ బుద్దె పెద్దన్న, సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి, గాదె రాజయ్య, నామిండ్ల భాస్కర్, ములుగు వంశీ, రేణుకుంట్ల రాజేష్, అభిషేకం, సంపత్, సుధాకర్, రవికుమార్, జనరల్ సెక్రెటరీ జీవన్, నాయకులు సునీత తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ హక్కులతో పాటు బాధ్యతలను తెలుసుకోవాలి





□ వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

**హనుమకొండ ప్రతినిధి , ఆగస్టు 11, తరంగాలు** : రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు పౌరులుగా తమ బాధ్యతలను కూడా ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత అన్నారు. హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ ) వరంగల్ ఫీల్డ్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం, ఫొటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను కాపాడటంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. హక్కుల కోసం పోరాడటంతో పాటు బాధ్యతలను నిర్వర్తించడం కూడా ప్రతి పౌరుడి కర్తవ్యమన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, కష్టపడి తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం, సమరయోధుల త్యాగాలను ఎప్పటికీ మరచిపోకూడదన్నారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ భవిష్యత్ తరాలకు మరింత బలమైన ప్రజాస్వామ్యాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి పోలీస్ కమిషనర్, కలెక్టర్ బహుమతులు అందజేశారు. కళాబృందాల యక్షగానం విద్యార్థులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ రజనీలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 24 గంటల నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యం

□ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి,ఆగస్టు 11,తరంగాలు** : రాయపర్తి మండలం మైలారం గ్రామ ప్రజల విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు రూ.9 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక విద్యుత్ లైన్‌ను పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మైలారం గ్రామంలోని విద్యుత్ ఉపకేంద్రం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ విద్యుత్ లైన్ ద్వారా గ్రామానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు చేపట్టారు. ప్రత్యేక విద్యుత్ లైన్ అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజలకు, రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గి మరింత మెరుగైన సేవలు అందనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మైలారం గ్రామానికి ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం ద్వారా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాకు మార్గం సుగమమైందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందేలా



అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మైలారం గ్రామ అభివృద్ధికి అవసరమైన మరిన్ని మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక సర్పంచ్ చిర్రా వేణు, మండల ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక

తరంగాలు

# సీఎం సభకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
- వరంగల్ సిపి శ్వేతతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 11, తరంగాలు :** పరకాలలో ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొనే సభకు పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం పరకాలలో సీఎం పర్యటన నేపథ్యంలో ప్రతిపాదిత హెలిప్యాడ్, సభా వేదిక, వాహనాల పార్కింగ్, రాకపోకల మార్గాలు, భద్రతా ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద సీఎం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ప్రతిపాదిత హెలిప్యాడ్ కోసం లలితా కన్వెన్షన్ హాల్ సమీపంలోని స్థలాన్ని, సభా వేదిక, వాహనాల పార్కింగ్ కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అంగడి స్థలాలను పరిశీలించారు. సభకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున వాహనాల రాకపోకలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, సీఎం పర్యటనలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హెలిప్యాడ్ నుంచి సీఎం ప్రయాణించే మార్గం, ఆసుపత్రి ప్రారంభోత్సవం, సభా వేదిక, ప్రజల రాకపోకలు, పార్కింగ్, రహదారులు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ, సీఎం భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ హెలిప్యాడ్, రూట్ మ్యాప్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన భద్రతా ప్రణాళిక అమలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం సీఎం పర్యటనకు సంబంధించిన రూట్ మ్యాప్, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ ప్రణాళికపై కలెక్టర్, పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ రవి, డీఆర్డీవో మేన శ్రీను, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, ఆర్అండ్‌బీ ఎస్ఈ సురేష్ బాబు, ఈఈ దేవిక, టీడబ్ల్యూఐడీసీ ఈఈ అరుణ్ కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, పరకాల మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ పవన్, ఏసీపీ సతీష్ బాబు, పరకాల సీఐ క్రాంతి కుమార్, కౌన్సిలర్లు శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదంలో గాయపడిన హరీష్‌కు పరుపటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ,ఆర్థిక సహాయం



**రాయపర్తి, ఆగస్టు 11, తరంగాలు :** రోడ్డు ప్రమాదంలో గాయపడిన హరీష్‌ను పరుపటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నారం గ్రామానికి చెందిన స్థానిక సర్పంచ్ గడ్డం విజయ సమ్మయ్య కుమారుడు గడ్డం హరీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న హరీష్‌ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు.
హరీష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న శ్రీనివాస్ రెడ్డి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరఫున రూ.4,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా నిలవడమే ఫౌండేషన్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, మచ్చ శ్రవణ్, పెండోట శివ, ఐత జంపి, గారే నరేష్, పీరని రాజు పాల్గొన్నారు. అలాగే స్థానిక సర్పంచ్ గడ్డం విజయ సమ్మయ్య, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఊళ్లేంగాల సుధాకర్, పార్టీ ముఖ్య నాయకులు గజేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ బొంధ్యలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే "ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం"

- ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, ఆగస్టు 11, తరంగాలు :** "సేవే పరమో ధర్మం" అనే లక్ష్యంతో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు అలకుంట్ల వెంకన్న తల్లి అలకుంట్ల వెంకటమ్మ ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆమెను పరామర్శించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు తన వంతు సహాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, స్థానిక నాయకులు పుల్ల ఎల్లగౌడ్, దేశబోయిన ఉపేందర్, వీరమనేని సత్యనారాయణ రావు, బోగెల్లి సంపత్ రావు, ఏనబోతుల దేవేందర్, అడ్లూరి శ్రీను, కర్ర ప్రవీణ్ రెడ్డి, నేరెళ్లి రాములు, పట్నం సురేష్ పాల్గొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గూడూరు రమేష్, గోలి సంపత్ రెడ్డి, గజ్జి రాజేశ్వరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ముఖాల్లో ఆనందం..!






- సేవా స్పర్శతో విద్యార్థుల అడుగులకు బలం..!"
- 125 మందికి రూ.50 వేల విలువైన షూస్ పంపిణీ
- రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం
- ఉమామహేశ్వర్ రెడ్డి--స్నేహలత దంపతుల సహకారం..
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా రోటరీ క్లబ్

**చెన్నారావుపేట, ఆగస్టు 11, తరంగాలు :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలిచే కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ ఆధ్వర్యంలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 125 మంది విద్యార్థులకు సుమారు రూ.50 వేల విలువైన షూస్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఉమామహేశ్వర్ రెడ్డి--స్నేహలత రెడ్డి దంపతుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ టి. బాలాజీ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు షూస్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ అధ్యక్షత వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ అధ్యక్షులు వంగ రాజిరెడ్డి, ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, విద్యపై ఆసక్తిని పెంచవచ్చని డాక్టర్ టి. బాలాజీ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి షూస్ అందించిన రోటరీ క్లబ్ ప్రతినిధులు, దాతలు ఉమామహేశ్వర్ రెడ్డి, స్నేహలత రెడ్డిలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాలలో విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, విజ్ఞానశాస్త్ర, సామాజిక అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు మట్టపల్లి ప్రభాకర్ రావు, పన్యాల రవీందర్ రెడ్డి, సీతారామారావు, ఎం. రామారావు, మంద వేణు, రామ హరిప్రసాద్, గంగోజుల నరేష్, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సుధాకర్ రెడ్డి, రమేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. దాతలు ఉమామహేశ్వర్ రెడ్డి, స్నేహలత రెడ్డి, మంద వేణులను ఘనంగా సత్కరించారు.

# గ్రామాభివృద్ధి ప్రణాళికలో ప్రజలు భాగం కావాలి - సర్పంచ్ చీదురు శంకర్

**పర్వతగిరి,(తరంగాలు)ఆగస్టు 11:** గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి)లో భాగంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కోసం ప్రజల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పర్వతగిరి సర్పంచ్ చీదురు శంకర్, పంచాయతీ కార్యదర్శి రఘు తెలిపారు. గ్రామంలోని అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ కాల్వలు, విద్యుత్ స్తంభాలు,వ్యవసాయ భూములకు వెళ్లే రహదారులు తదితర మౌలిక వసతుల అవసరాలపై ప్రజలు తమ అభ్యర్థనలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమర్పించి,గ్రామ అభివృద్ధిలో సహాయపడాలని సూచించారు. అభివృద్ధి పనులు, అవసరమైన ప్రాంతాలను గుర్తించి,ప్రాధాన్యతా క్రమంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో చేర్చనున్నట్లు వారు తెలిపారు. సంబంధిత పనులు అవసరమైన గ్రామ ప్రజలు ఈ నెల 15వ తేదీలోపు తమ దరఖాస్తులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ప్రజల అవసరాలను ప్రణాళికలో పొందుపరిచి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్,కార్యదర్శి తెలిపారు.
బోనాల పండుగకు ఏర్పాట్లు పర్వతగిరి గ్రామంలో ఈ నెల 16వ తేదీ ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏర్పాట్లు చేపట్టింది. సర్పంచ్ చీదురు శంకర్ ఆధ్వర్యంలో పండుగ నిర్వహణకు సంబంధించిన





ఏర్పాట్లపై చర్చించి, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు,బోనాల సమర్పణతో పాటు భక్తుల కోసం అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతం చేయాలని సర్పంచ్ చీదురు శంకర్, పాలకవర్గ సభ్యులు కోరారు.

# మిరియాల శారద భౌతిక దేహానికి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు నివాళి

**బీజేపీ నాయకుడు మిరియాల ఆదిత్య చిన్న ను పరామర్శించిన ప్రదీప్‌రావు**



వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 11,తరంగాలు : మిరియాల శారద భౌతిక దేహానికి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఉర్సు కరీమాబాద్ ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకులు మిరియాల ఆదిత్య చిన్న తల్లి మిరియాల శారద మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. శారద మృతి విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు వారి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శారద ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రదీప్‌రావు ఆకాంక్షించారు.



## సీనియర్ల ఆశీర్వాదంతో.. కాంగ్రెస్ బలోపేతానికి

# “సమ్మయ్య గౌడ్ అడుగులు”





- సీనియర్ నాయకుల సూచనలు, కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగుతా
- ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా






- కాంగ్రెస్ ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన మండల అధ్యక్షుడు సమ్మె గౌడ్

**కేసముద్రం ప్రతినిధి , ఆగస్టు 11, తరంగాలు** : కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల నూతన అధ్యక్షుడిగా నియమితులైన చిలువేరు సమ్మయ్య గౌడ్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులను శాలువాలతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్మన్ రామా నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత వెంకన్న, ఎంపీటీసీ, సర్పంచ్ బండారు సుజాత దయాకర్ గౌడ్, టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూగులోతు దస్రు నాయక్, జిల్లా స్పోక్స్‌పర్సన్ అంబటి మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బండారు పద్మ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీలం సుహాసిని--దుర్గేష్ తదితరులను సమ్మయ్య గౌడ్ కలిసి శుభాకాంక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్ఠానానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ నాయకుల సూచనలు,సలహాలు తీసుకుంటూ, వారి అను భవాన్ని గౌరవిస్తూ అందరినీ సమన్వ యం చేసుకుని ముందుకు సాగు తానని చెప్పారు. కేసముద్రం మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తానని తెలిపారు. నాయకులు, కార్యకర్తలందరినీ కలుపుకొని సమిష్టిగా పనిచేస్తూ పార్టీకి మరింత బలమైన పునాది వేయడమే తన లక్ష్యమన్నారు.



రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరి సహకారం తీసుకుంటూ ముందుకు సాగుతానని, మండలంతో పాటు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని సమ్మయ్య గౌడ్ తెలిపారు.

ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సమ్మయ్య గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.

## వరంగల్ యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పించాలి

### పీఎం మిత్ర పార్క్‌పై లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించిన ఎంపీ కడియం కావ్య



న్యూఢిల్లీ, ఆగస్టు 11,తరంగాలు :వరంగల్ యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పించాలని ఎంపీ కడియం కావ్య అన్నారు.వరంగల్ లో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీఎం మిత్ర (పీఎం మిత్ర ) మెగా టెక్స్‌టైల్ పార్క్ అమలు పురోగతిపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పార్క్‌లో భూసేకరణ, మౌలిక వసతుల కల్పన, పెట్టుబడుల ఆకర్షణ, ఉత్పత్తి ప్రారంభం, ఉద్యోగాల కల్పనకు సంబంధించిన తాజా వివరాలను వెల్లడించాలని కేంద్రాన్ని కోరారు.ముఖ్యంగా పార్క్ ద్వారా స్థానిక యువత, మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, ఇతర వెనుకబడిన, బలహీన వర్గాలకు ఎన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయో స్పష్టత ఇవ్వాలని ఎంపీ ప్రశ్నించారు.ఎంపీ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా లోక్‌సభలో సమాధానం ఇస్తూ.. దేశవ్యాప్తంగా ఏడు పీఎం మిత్ర పార్కులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాటిలో తెలంగాణలోని వరంగల్‌ను ఒక ప్రాంతంగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. వరంగల్ పీఎం మిత్ర పార్క్‌ను బ్రౌన్‌ఫీల్డ్ కేటగిరీలో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.కేంద్రం సమాధానంపై ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. వరంగల్ పీఎం మిత్ర పార్క్ కేవలం ఒక పారిశ్రామిక ప్రాజెక్టుగా కాకుండా తెలంగాణలోనే అతిపెద్ద ఉపాధి, పెట్టుబడుల కేంద్రంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకటించిన లక్ష్యాలకు అనుగుణంగా భవిష్యత్తులో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పన మరింత వేగంగా పెరగాలని ఆమె అన్నారు.

వరంగల్ యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన ఉద్యోగాలు, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని డా. కడియం కావ్య స్పష్టం చేశారు.

పీఎం మిత్ర పార్క్‌లో మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బలహీన వర్గాలకు తగిన ప్రాధాన్యత కల్పించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.వరంగల్‌ను జౌళి రంగంలో జాతీయ స్థాయి హబ్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎంపీ కడియం కావ్య తెలిపారు. వరంగల్ ప్రజలకు మరిన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు తీసుకురావడానికి తన ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయని ఆమె స్పష్టం చేశారు.

## కాకతీయ జూలాజికల్ పార్క్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- ఎన్‌క్లోజర్లు,నైట్ షెల్టర్లకు త్వరగా అనుమతులివ్వాలి
- జంతువుల కదలికలపై వీడియో, ఆడియో పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి: వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



న్యూఢిల్లీ, ఆగస్టు 11, తరంగాలు : కాకతీయ జూలాజికల్ పార్క్ అభివృద్ధికి కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ (కాంపా ) నిధులు మంజూరు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర జూ అథారిటీ సభ్య కార్యదర్శి డా. వి. క్లెమెంట్ బెన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.హనుమకొండలోని కాకతీయ జూలాజికల్ పార్కులో సింహాల ఎన్‌క్లోజర్, నైట్ షెల్టర్‌తో పాటు హైనా, జాకల్, వైల్డ్‌డాగ్ ఎన్‌క్లోజర్లు, నైట్ షెల్టర్లు, సరీసృపాల ఎన్‌క్లోజర్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను తెలంగాణ అటవీ శాఖ ఇప్పటికే కేంద్ర జూ అథారిటీకి సమర్పించిందని ఎంపీ తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు సవరణలు చేసి డిజైన్లు, డ్రాయింగ్‌లు సమర్పించిన నేపథ్యంలో వాటికి త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు.సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జూలాజికల్ పార్కులో జంతువుల సంరక్షణతో పాటు మొక్కల పెంపకం, పచ్చదనం అభివృద్ధి, పార్కు విస్తరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని డా. కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాంపా నిధులను విడుదల చేసి అభివృద్ధి పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జంతువుల కదలికలు, ప్రవర్తనను నిరంతరం గమనిస్తూ వాటి సంరక్షణ, భద్రతను పర్యవేక్షించేందుకు వీడియో, ఆడియో రికార్డింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎంపీ సూచించారు. ఆధునిక పర్యవేక్షణ సదుపాయాలతో జంతువుల సంరక్షణను మరింత సమర్థంగా నిర్వహించవచ్చని తెలిపారు.కాకతీయ జూలాజికల్ పార్కును వన్యప్రాణి సంరక్షణ, పర్యావరణ విద్య, ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తే వరంగల్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు, ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.డా. కడియం కావ్య చేసిన విజ్ఞప్తులపై కేంద్ర జూ అథారిటీ సభ్య కార్యదర్శి డా. వి. క్లెమెంట్ బెన్ సానుకూలంగా స్పందించారు. కాకతీయ జూలాజికల్ పార్క్ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ డా. కడియం కావ్య వెల్లడించారు.